APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం



సంపుటి : 1 | సంచిక : 1 | ఒంగోలు | బుధవారం 3-9-2025 | APTEL/25/A2326 | ఎడిటర్ : నరల మురళీ | పేజీలు : 4 | వెల : రూ. 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## అమెరికాను కాదు...ట్రంప్‌ను వ్యతిరేకించాలి



**న్యూ ఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** అసలు విషయాన్ని చెప్పే ముందు ఒక చిన్న ఉదాహరణను చెబితే విషయం మరింత బాగా అర్థమవుతుంది. ప్రతి ఒక్కరికి కొందరు స్నేహితులు ఉంటారు. వారు.. ఆర్థికంగా..సామాజికంగా బలవంతులు. అలాంటి వారితో స్నేహం ఉన్నంత వరకు బాగుంటుంది.కానీ.. ఏదో ఒక రోజు ఏదో విషయంలో తేడా రావొచ్చు.మీ తప్పు లేకుండానే వారితో గొడవ షురూ కావొచ్చు. తమకున్న బలాల్ని ప్రదర్శిస్తూ అహంకారాన్ని ప్రదర్శించొచ్చు. అలాంటప్పుడు ఏం చేస్తాం? అంతో ఇంతో తగ్గే ప్రయత్నం చేస్తాం. అదే సమయంలో నీలో అహంకారం ఎక్కువైంది.. దాని కారణంగా ఇబ్బందిగా ఉంది.. పద్దతి మార్చు మిగతా 2లో

## ఆర్‌ఎస్‌ఎస్‌తో ఎటువంటి పేచీలేదు




### మోడీ రిటైర్ అయ్యేది అపుడేనా... !

**న్యూ ఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** బీజేపీ మాతృ సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ .ఆర్‌ఎస్‌ఎస్ కాషాయం పార్టీ మీద గుర్రు మీద ఉంది అన్నది చాలా కాలంగా వినిపిస్తున్న మాట. అయితే అది కాస్తా ఆగస్టు నెలలో చల్లారిపోయింది. రెండు వైపుగా రాజీలు కుదిరాయని ప్రచారం సాగుతోంది. బీజేపీకి .ఆర్‌ఎస్‌ఎస్ కి మధ్య ఎలాంటి గ్యాప్ మిగతా 2లో

### పవన్ కల్యాణ్

## ఊహకందని విప్లవం



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**

ఇలా వచ్చి.. అలా పోయిన పార్టీలు అనేకం ఉన్నాయి. ఇది కూడా అంతే!" అని తొలినాళ్లలో ఎదురైన పెదవి విరుపులు.. సహాయ నిరాకరణలను కూడా ఛేదించి.. తన పార్టీని.. తనతో పాటు.. ముందుకు నడిపించారు పవన్ కల్యాణ్. సాధారణంగా.. ఒక విప్లవం పుడుతోందంటే.. దీనికి ముందు కొన్ని సంకేతాలు వస్తాయి. కానీ.. ఎలాంటి సంకేతాలు లేకుండా.. ఒక సాధారణ రాజకీయ నేతగా.. తన పంథాను కొనసాగించి.. ఒక సాధారణ రాజకీ య పార్టీని స్థాపించిన పవన్ కల్యాణ్.. ఊహకందని విప్లవాన్ని సృష్టించారు. "ఇక, జెండే ఎత్తేస్తారు.." అని ఓవర్గం నాయకులు చేసిన ప్రచారం నుంచి బలమైన పీఠాన్ని ఏర్పాటు చేసుకున్న దశ వరకు పవన్ కల్యాణ్ అడుగులు సుదీర్ఘ లక్ష్యాన్ని పట్టి చూపుతాయి."ఇలా వచ్చి.. అలా పోయిన పార్టీలు అనేకం ఉన్నాయి. ఇది కూడా అంతే!" అని తొలినాళ్లలో ఎదురైన పెదవి విరుపులు.. సహాయ నిరాకరణలను కూడా ఛేదించి.. తన పార్టీని.. తనతో పాటు.. ముందుకు నడిపించారు పవన్ కల్యాణ్. సినిమా ఇమేజ్.. ఏమేరకు పనిచేస్తుంది... అనేది చిరంజీవి పార్టీ పెట్టిన కొత్తలో తర్వాత.. అందరికీ అనుభవంలోకి వచ్చింది. అందుకే.. పవన్ తన మిగతా 2లో

# 1800 ఎకరాలకు భూసేకరణ



## సీఆర్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ 52వ సమావేశం

### అమరావతి నిర్మాణంలోని 7 కీలక అంశాలకు ఆమోదం తెలిపిన అథారిటీ

**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** సీఆర్డీఏ పరిధిలో పెండింగ్?లో ఉన్న 1800 ఎకరాలకు భూసేకరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 52వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం నిర్ణయించింది. రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని సీఎం అధికారులను ఆదేశించారు. అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ నోటిఫికేషన్?కు ఆమోదం తెలిపారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 7 కీలక అంశాలకు ఆమోదం తెలిపారు. రాజధాని పరిధిలో మిగతా 2లో

### ప్రతి 50 కిలోమీటర్లకు

## ఒక పోర్టు

### సీఎం చంద్రబాబు

వెల్లడి రవాణా రంగంలో దక్షిణాది రాష్ట్రాలకే ఏపీ నెంబర్ వన్ గా నిలవనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రవాణా రంగంలో దక్షిణాది రాష్ట్రాలకే ఏపీ నెంబర్ వన్ గా నిలవనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలోలాజిస్టిక్స్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్లోబల్ ఫర్ సస్టైయినబుల్ ట్రాన్సఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ లో నిర్వహించిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రంలో సుదీర్ఘ సముద్ర తీరంతో రోడ్డు, రైలు మార్గాలను అనుంధానిస్తామని, ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు నిర్మించడం ద్వారా సరుకు రవాణాలో ఏపీని అగ్రగామిగా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ టాజిస్టిక్స్ పెరుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రోడ్ల అనుసంధానం జరిగినట్లు నదులను కూడా కలపాలి. ఇవాళ మిగతా 2లో

## రైతుకు తప్పనున్న తిప్పలు

**ఆధార్ యూజర్ ఏజెన్సీగా రెవెన్యూ శాఖ... భూమి రికార్డుల నిర్వహణ, అనుసంధానం కోసం కేంద్రం ఎంపిక... నోటిఫికేషన్ జారీచేసిన రాష్ట్రప్రభుత్వం.. వెబ్‌ల్యాండ్‌లోని రైతు భూరికార్డుతో ఆధార్ నంబర్ అనుసంధానం**




**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** భూ వ్యవహారాలకు సంబంధించిన ఆధార్ సేవల నిర్ధారణకు వినియోగదారుల సేవల సంస్థ (యూజర్ ఏజెన్సీ)గా రాష్ట్ర రెవెన్యూ శాఖ ఎంపికైంది. ఈ మేరకు యూనిక్ ఐ డె ం టి ఫి కే ష న్ అథారిటీ(యూఐఏ), కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ రాష్ట్రప్రభుత్వానికి సమాచారం ఇచ్చాయి. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖను భూముల సంబంధిత వ్యవహారాల్లో ఆధార్ యూజర్ ఏజెన్సీగా ఎంపిక చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు (జీవోలు 309, 310) జారీ చేసింది. దీంతో ఆధార్‌తో భూముల అనుసంధాన ప్రక్రియలో రెవెన్యూ శాఖ పాత్ర మరింత కీలకం కానుంది. ప్రస్తుతం ఆధార్ నిర్ధారణ యూజర్ ఏజెన్సీలు.. ప్రైవేటు సంస్థలు, ఏజెన్సీల చేతుల్లో ఉన్నాయి. వెబ్‌ల్యాండ్‌లో రైతుల వివరాలు, ఆధార్‌ను సీడింగ్ చేయాలంటే తొలుత ప్రైవేటు ఏజెన్సీ వద్దకు వెళ్లి ఐరిస్ డేటా ఇస్తున్నారు. ఆధార్ అథెంటికేషన్ ప్రైవేటుగా చేయాల్సి వస్తోంది. దీనివల్ల రికార్డుల సవరణ, ఇతర అంశాల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఆధార్ అనుసంధానం కాలేదన్న పేరుతో రైతులకు పంటల బీమా, పంటల పెట్టుబడి వంటి సంక్షేమ పథకాలు కూడా సకాలంలో దక్కడం లేదు. ఆధార్ సీడింగ్ జరగడం లేదని ఇటీవలి కాలంలో కొన్ని వేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ స్కీం కింద పంట పెట్టుబడి జమకాలేదు. దీంతో రెవెన్యూ శాఖ నియంత్రణలో ఉన్న వెబ్‌ల్యాండ్‌లోని భూమి రికార్డులకు ఆధార్ అనుసంధాన పనులను ఇకపై పూర్తిస్థాయిలో ఆ శాఖ చేస్తేనే సమస్యలన్నిటికీ పరిష్కారం దొరకుతుందని అధికారులు భావించారు. అందుకే భూముల వ్యవహారాల్లో ఆధార్ నిర్ధారణ సేవలను చేపట్టేందుకు యూజర్ ఏజెన్సీగా ఆ శాఖనే మిగతా 2లో



### కవిత -హరీష్

## రోడ్డెక్కిన నిరసన

**హైదరాబాద్, ప్రజలకు చేరువ ప్రతినిధి :** తెలంగాణ రాజకీయాల్లో కవిత సస్పెన్షన్, దాని తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాలను ఒక కొత్త మలుపు తిప్పుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీలో ఇంతకాలం అంతర్గతంగా ఉన్న విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. దీని వెనుక ఉన్న కారణాలు, భవిష్యత్ పరిణామాలపై ఒక విశ్లేషణ. - పార్టీ అంతర్గత విభేదాల బహిరంగ రూపం ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీలో విభేదాలు బయటకు కనిపించకుండా జాగ్రత్తపడ్డారు. కానీ కవిత సస్పెన్షన్ తర్వాత హరీశ్ రావు, కవిత వర్గాల మధ్య ఉన్న అసంతృప్తి పూర్తిగా బహిర్గతమైంది. కవిత ఫ్లెక్సీలను ఒక వర్గం తగులబెడితే, దానికి ప్రతిగా జాగృతి కార్యకర్తలు హరీశ్ రావు దిష్టిబొమ్మను దహనం చేయడం ఈ అంతర్గత పోరు ఎంత తీవ్రంగా ఉందో స్పష్టం చేస్తోంది. ఇది కేవలం ఇద్దరు నాయకుల మధ్య పోరు మాత్రమే కాదు, పార్టీలోని రెండు పెద్ద వర్గాల మధ్య ఆధిపత్య పోరాటాన్ని సూచిస్తోంది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినప్పుడు నాయకులను సస్పెండ్ చేయడం మామూలే. కానీ కవిత విషయంలో మిగతా 2లో

### విజయవాడ సాక్షి ప్రధాన కార్యాలయంలో

## పోలీసుల సోదాలు



**విజయవాడ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** విజయవాడలోని ఆటోనగర్‌లో ఉన్న సాక్షి మీడియా ప్రధాన కార్యాలయంలో అర్ధరాత్రి పోలీసులు సోదాలు నిర్వహించారు. విజయవాడలోని ఆటోనగర్‌లో ఉన్న సాక్షి మీడియా ప్రధాన కార్యాలయంలో అర్ధరాత్రి పోలీసులు సోదాలు నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి 12.30 గంటల నుంచి మంగళవారం తెల్లవారుజామున 2 గంటల వరకు పోలీసులు అక్కడ శోధన చర్యలు చేపట్టారు. పోలీసుల నుంచి అందిన సమాచారం ప్రకారం.., తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో సాక్షి పత్రికపై కేసు నమోదు కావడంతో ఈ సోదాలు నిర్వహించినట్లు సమాచారం. సాక్షి ఎడిటర్‌తో పాటు పత్రికలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులపై వివిధ సెక్షన్ల కింద నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అర్ధరాత్రి సమయంలో మీడియా సంస్థపై పోలీసులు సోదాలు చేయడం పట్ల పాత్రికేయ వర్గం ఆందోళన వ్యక్తం చేస్తోంది. పోలీసుల ఈ చర్యపై ప్రతిపక్షాలు కూడా స్పందించాయి. మరోవైపు సాక్షి ప్రతినిధులు మాత్రం తమపై అక్రమ కేసులు పెట్టి, వాయిస్‌ను అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. మొత్తం మీద సాక్షి ప్రధాన కార్యాలయంలో అర్ధరాత్రి జరిగిన ఈ సోదాలు రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించే అవకాశం ఉంది. సాక్షి ఎడిటోరియల్ సిబ్బందిపై పోలీస్ అధికారుల సంఘం ఫిర్యాదు సాక్షి మిగతా 2లో

ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం

# సంపాదకీయం

## అమెరికాకు దాసోహం కావద్దు

**పత్తి పంట పురాతనమైనది, సాంప్రదాయ మైనది. ప్రపంచంలో 60 దేశాలలో ఈ పంట వేస్తున్నారు. భారత దేశంలో గత 10 సంవత్సరాలలో సరాసరిన సంవత్సరానికి 3 కోట్ల ఎకరాలలో పత్తిపంట వేస్తున్నారు. 360 లక్షల బేటళ్ళ పత్తి ఉత్పత్తి అవుతున్నది. విస్తీర్ణంలో ఇండియా మొదటి స్థానంలో ఉంటే ఉత్పత్తిలో చైనా మొదటి స్థానంలో ఉన్నది. పత్తి పండించడం, బట్టల తయారీలో కోట్ల మందికి పని కల్పిస్తున్నది. భారత్‌లో గుజరాత్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో పత్తి బాగా పండిస్తున్నారు. రైతుల ఆత్మహత్యలలో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉంటున్నది. తెలంగాణ, ఆంధ్ర రెండు, మూడు స్థానాలలో వున్నాయి. అమెరికా అధ్యక్షుడు ఏకపక్షంగా భారత్ అమెరికాకు ఎగుమతి చేస్తున్న సరుకులపై 25 శాతం సుంకం, రష్యా నుంచి ఆయిల్ దిగుమతి వద్దన్నా వినకుండా చేస్తున్నందుకు 25 శాతం, పాత టాక్స్‌లు అన్నీ కలిపి 60 శాతం టాక్స్‌లు విధించాడు. లక్ష కోట్లకు పైగా విలువ చేసే మన గార్మెంట్స్ అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. విపరీతమైన టాక్స్‌లతో మనం బంగ్లాదేశ్, పాకిస్థాన్ లాంటి అనేక దేశాల పోటీని తట్టుకోవడం కష్టం. ఈ లోపుగా అమెరికా నుంచి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం టాక్స్ డిసెంబర్ వరకు తగ్గిస్తున్నట్లు మన ప్రభుత్వం ప్రకటించింది. ఈ చర్య ఇరువైపులా కంపెనీలకు చాలా బాగుంది కానీ భారత రైతులకు నష్టదాయకమే. గత సంవత్సరం కూడా 100 లక్షల బేళ్ళ పత్తి దిగుమతి అయినందున 8 వేల నుంచి 6 వేలకు క్వింటాల్ ధర పడిపోయింది. గార్మెంట్ పరిశ్రమను కాపాడుకోవడానికి దిగుమతి సుంకం రద్దు అవసరమని ఆ పరిశ్రమ అధిపతులు, ప్రభుత్వాధికారులు వాదిస్తున్నారు. మెట్ట ప్రాంతాల నుంచి పంట రావడం ప్రారంభమైంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,700. కానీ మార్కెట్‌లో ఆ ధరకు కొనడం లేదు. వర్షాలకు పత్తి తడిసిందని ధర తగ్గిస్తున్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు ఈ ధరలు రైతును కాపాడలేవు. స్వామినాథన్ విధానం సి2 ప్లస్ 50 శాతం ప్రకారం అయితే రూ.10,075 ఉండాలి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రైతుల నుంచి దూరమై వ్యాపారుల కార్పొరేషన్‌గా మారిన తరువాత రైతుల ఆత్మహత్యలు అధికమైనాయి. హైబ్రిడ్ విత్తనాలు మాటలకే పరిమితమైనాయి. విదేశాలలో పత్తి ధర తగ్గినప్పుడు లాభాల కోసం వ్యాపార సంస్థలు విపరీతంగా దిగుమతి చేస్తున్నాయి. ఇక్కడ ఎంత పత్తి పండుతున్నది అన్నదాన్ని దృష్టిలో పెట్టుకోవడం లేదు. వారికి లాభాలే ప్రధానంగా ఉంటున్నాయి. ఈ పరిస్థితి చూస్తుంటే బ్రిటీష్ కాలం నాటి పరిస్థితులు గుర్తుకొస్తున్నాయి. నాడు తెల్ల బంగారంగా పిలవబడే పత్తిని కష్టపడి పండించే వారు రైతులైతే బ్రిటీష్ వాళ్ళు మంచి లాభాలతో మిల్లులు నడుపుకొనేవారు. వారి విపరీతమైన దోపిడీకి భారత్ పత్తి రైతులు నలిగి నాశనమైపోయారు. అమెరికాలో సబ్సిడీ పత్తి ఉత్పత్తి విలువలో 12 శాతం వుండగా ఇండియాలో 2.75 శాతం ఉంది. అక్కడ పారిశ్రామిక కార్పొరేషన్స్ భారీ విస్తీర్ణంలో పంటలు సాగుచేయడం, ఎక్కువ సబ్సిడీలు పొందడం చూస్తున్నాము. అంతటితో ఆగకుండా వారికి అనుకూల ప్రభుత్వాలతో విదేశాలపై వారి పంటల అమ్మకాలకై వత్తిడి తెస్తున్నారు. ఈ కాలంమంతా అదే జరుగుత్నుది. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, నీటిపారుదల సౌకర్యాలు, మార్కెట్లపై భారత ప్రభుత్వం ప్రకటించిన మద్దతు సబ్సిడీలు రద్దు చేయాలని అమెరికా ఒత్తిడి చేస్తున్నది. పది సంవత్సరాల క్రితం సంవత్సరానికి దాదాపు 4 కోట్ల బేళ్ళు ఉత్పత్తి చేసి ప్రపంచంలో పత్తి ఎగుమతులలో ముందున్న మనం ఈ రోజు దిగుమతుల్లో ప్రపంచంలో ముందు ఉంటున్నాం. గత సంవత్సరంలో కోటి బేళ్ళు దిగుమతి చేసుకున్నాం.**

(మొదటి పేజీ తరువాయి)

## అమెరికాను కాదు..

కోవాలని చెబుతాం. దాన్ని అర్థం చేసుకునే కన్నా అపార్థం చేసుకొని.. మరింతగా ద్వేషించటం మొదలు పెడితే ఏం చేయాలి? అతడికి కాస్త దూరంగా ఉంటే సరిపోతుంది. అంతే తప్పించి.. అతడి మీద కోపంతో ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకోవటం..అతడ్ని అధిగమించేందుకు మనకున్న పరిమిత వనరుల్ని.. శక్తి సామర్థ్యాల్ని వినిగించటం చేస్తామా? అంటే చేయమనే చెబుతాం. ఎందుకుంటే.. మనకున్న పరిమిత వనరుల్ని అనవసరంగా ఖర్చు పెడితే పాత స్నేహితుడికి పోయేదేమీ ఉండదు కానీ.. మనకు మాత్రం జరిగే నష్టం ఎక్కువ అవుతుంది. కాలం నేర్పే పాఠాలతో దూరమైన పాత స్నేహితుడిలో మార్పు వచ్చి.. మనకు మళ్లీ స్నేహ హస్తాన్ని చాచే ప్రయత్నం జరుగుతుంది. అందుకు భిన్నంగా.. మనతో తప్పుగా ప్రవర్తించాడని.. మనం కూడా తప్పులు చేసుకుంటూ పోతే ఇరువురికి నష్టం కదా. ఇప్పుడు ట్రంప్ పుణ్యమా అని భారత్ ఎదుర్కొంటున్న ఇబ్బంది కూడా ఈ కోవలోకే వస్తుంది. ట్రంప్ చేస్తున్న పనులు.. తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలపై కోపంతో.. అమెరికాను ద్వేషించటం తప్పు. అమెరికా వేరు.. ట్రంప్ వేరు అన్న విషయాన్నిమర్చిపోకూడదు. మహా అయితే ట్రంప్ మరో రెండు.. మూడేళ్లు మాత్రమే అధికారంలో ఉంటారు.

## ఆర్‌ఎస్ఎస్‌తో ఎటువంటి పేచీలేదు

లేదని అటూ ఇటూ ఇపుడు అంతా అంటున్నారు. ప్రధానిగా మోడీ కానీ .ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కానీ ఇద్దరూ కలసి మెలసి ముందుకు సాగబోతున్నారు అన్నది తాజా చిత్రంగా ఆవిష్కృతం అవుతోంది. నాడు అలా నేడు ఇలా : సరిగ్గా రెండు నెలల క్రితం జూలైలో జరిగిన నాగ్ పూర్ మీటింగ్ లో .ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ 75 ఏళ్ళు నిండిన వారు హుందాగా రాజకీయాల నుంచి తప్పుకోవాలని సంచలన ప్రకటన చేశారు. అది నరేంద్ర మోడీని ఉద్దేశించినదే అని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. ఎందుకంటే సెప్టెంబర్ 17 నాటికి మోడీకి 75 ఏళ్ళు నిండుతున్నాయి. దాంతో .ఆర్ఎస్ఎస్ గురి మోడీ మీదనే అని అనుకున్నారు. విపక్షాలు కూడా దీని మీద తీవ్ర స్థాయిలో స్పందించాయి. అయితే బీజేపీ నుంచి అయితే పెద్దగా స్పందన రాలేదు. కట్ చేస్తే లేటెస్ట్ గా ఢిల్లీలో జరిగిన ఆర్ ఎస్ ఎస్ వందవ వార్షికోత్సవాలలో అదే మోహన్ భగవత్ మాట్లాడుతూ 75 నిబంధన గురించి తాను ఏమీ మాట్లాడలేదని అన్నారు. అంతే కాదు బీజేపీని తాము ఎక్కడా నియంత్రించలేమని కూడా స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే మోహన్ భగవత్ కూడా ఇదే నెలలో 75 ఏళ్లు నిండిన వారు అవుతారు. అంటే అటు మోడీ కానీ ఇటు మోహన్ భగవత్ కానీ ఇద్దరూ ఈ ఏజ్ నిబంధనతో తప్పుకోవాల్సి వస్తోంది. ఢిల్లీ సభలో మోహన్ భగవత్ మాట్లాడుతూ తాను కానీ ఎవరు అయినా .ఆర్ఎస్ఎస్ ఆదేశిస్తే ఎనభై ఏళ్ళు అయినా పదవి లో కొనసాగాల్సిందే అని కూడా అన్నారు. దానిని బట్టి మోడీ మరో టెర్మ్ పీఎం గా ఉన్నా ఓకే అన్నట్లుగా సంకేతం ఇచ్చేశారు అని చెప్పుకున్నారు. ఈ విధంగా మోహన్ భగవత్ మోడీ సైతం తమ పదవులలో మరిన్నాళ్ళు కొనసాగుతారు అని అంటున్నారు. గ్యాప్ ఎందుకు అలా : నిజానికి చూస్తే బీజేపీకి .ఆర్ఎస్ఎస్ కి మధ్య గ్యాప్ 2019 ఎన్నికల ఫలితాల తరువాత వచ్చాయని చెబుతారు. బీజేపీకి ఏకంగా 304 సీట్లు సొంతంగా రావడంతో బీజేపీలో అతి ధీమా వచ్చింది అని చెబుతారు. పైగా .ఆర్ఎస్ఎస్ సహకారం లేకుండా తాము ముందుకు సాగగలమన్న ఆలోచనలు కూడా వచ్చాయని చెబుతారు. ఆ అయిదేళ్ళ పాలనలో .ఆర్ఎస్ఎస్ ని పూర్తిగా పక్కన పెట్టారు అని అంటారు. అయితే .ఆర్ఎస్ఎస్ సైతం గుర్రుగా ఉన్నా బీజేపీ బలం చూసి ఏమీ చేయలేకపోయింది అని అంటారు. ఇక 2024లో బీజేపీ మ్యాజిక్ ఫిగర్ కి ఆమడ దూరం వెనక్కి వెళ్ళడంతో కమలం పార్టీలో అంతర్మథనం మొదలైంది అదే సమయంలో బీజేపీ చేస్తున్న తప్పులు అన్నీ కూడా .ఆర్ఎస్ఎస్ అప్పటి నుంచే మెల్లగా గుర్తిస్తూ సమయానుకూలంగా ప్రకటనలు ఇస్తోంది అని చెబుతారు. ఇలా గ్యాప్ పెరిగిపోయి చివరికి మోడీకి 75 ఏళ్ళ ఏజ్ కండిషన్ దాకా వెళ్ళింది అని అంటారు. .ఆర్ఎస్ఎస్ ని పొగుడుతూ : ఈ క్రమంలో .ఆర్ఎస్ఎస్ ని ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్ట్ 15 జెండా పండుగ వేళ ఎర్ర కోట మీద నుంచి ఇచ్చిన స్పీచ్ లో ప్రత్యేకంగా కొన్ని నిముషాలు .ఆర్ఎస్ఎస్ ని పొగడడానికే కేటాయించారు. .ఆర్ఎస్ఎస్ దేశానికి చేసే సేవలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తుతించారు. దాంతో .ఆర్ఎస్ఎస్ ని ఎందుకు ఆయన ఇంతలా కితాబులు ఇస్తున్నారు అన్న చర్చ కూడా సాగింది. అయితే దాని పర్యవసానం కూడా ఢిల్లీలోని .ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పీచ్ లో కనిపించింది. 75 ఏళ్ళ ఏజ్ నిబంధన ఏదీ లేదని తేల్చేశారు. అలా మోడీకి భారీ రిలీఫ్ లభించింది అని చెప్పాలి. మోడీ తప్పుకునేది అప్పుడేనా : తాజా పరిణామాలతో నరేంద్ర మోడీ మరో పదేళ్ళ పాటు దేశానికి ప్రధానిగా కొనసాగేందుకు వీలు కలుగుతోంది అని అంటున్నారు. ఈ టెర్మ్ అయిదేళ్ళూ ఎలాగూ ఆయనే ఉంటారు. 2029 ఎన్నికల తరువాత కూడా బీజేపీ గెలిస్తే మరో టీర్మ్ మోడీ ప్రధానిగా నాలుగవ సారి పదవీ ప్రమాణం చేస్తారు అలా 2034 దాకా కొనసాగేందుకు వీలు కలుగుతుందని అంటున్నారు.

## ఊహకందని విప్లవం

ఇమేజ్‌ను మాత్రమే నమ్ముకోలేదు. ప్రజలను.. పేదలను.. రైతాంగాన్ని నమ్ముకున్నారు. వారి సమస్యల్లో నేనున్నానంటూ అడుగులు వేశారు. ఇది పవన్‌కు రాజకీయ నేతగా సుస్థిరత్వాన్ని ఆపాదించింది. అంతేకాదు.. వేసిన అడుగులు తొలినాళ్లలో విమర్శలకు దారితీసేలా చేసినా.. తర్వాత తర్వాత.. సమాజం మొత్తం ఆయన వెంట నడిచేలా చేసింది. ఎక్కడ ఎలా స్పందించాలో.. ఎక్కడ ఎలా తగ్గాలో రాజకీయాల్లో నాయకులకు అత్యంత కీలకం. ఇది తెలిసిన వారే నేతలుగా నిలబడ్డారు. ఈ తరహాలోనే పవన్ కూడా.. 2023లో చంద్రబాబుకు మద్దతు మరోసారి మద్దతు ఇచ్చే విషయంలో తనను తాను తగ్గించుకుని వేసిన అడుగులు తర్వాత.. కాలంలో ఊహించని విజయాన్ని.. విప్లవాన్ని సైతం చేరువ చేశాయి. మంగళవారం ఆయన పుట్టిన రోజు. శుభాకాంక్షలు.. వెల్లువెత్తుతున్నాయి. కానీ, ఇదేసమయంలో ఆయన రాజకీయ జీవితమే కాదు.. సినీ ప్రస్థానంలోనూ.. తొలినాళ్లలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నా.. ఆయన ఎదిగిన తీరు.. అందరికీ ఆదర్శమే. ఎలా ఎదగాలన్న విషయాన్ని ఆయన నుంచి నేర్చుకునే స్థాయికి పవన్ ఎదిగారు. పదవులు ఉంటాయి.. పోతాయి.. కానీ, ప్రజల హృదయాలను గెలుచుకోవడంలోనే అసలు రాజకీయం ఉంది. ఇదే.. ఆయనను గిరిజనులకు చేరువ చేసింది... ఎస్సీ, ఎస్టీలకు మచ్చిక చేసింది. పార్టీని స్థాపించి ఆయన విప్లవం సృష్టించలేదు. .. ఆ పార్టీని ప్రజలు తమది అనుకునే స్థాయికి చేరుకునేలా చేసి విప్లవం సృష్టించారు. రెండు స్థానాల్లో ఓడినా.. తదుపరి ఎన్నికల్లో తాను గెలిచి.. తన వారిని గెలిపించుకునే స్థాయికి ఎదిగిన తీరు విప్లవం. పదవులను అలంకార ప్రాయంగా కాకుండా.. పనిచేసేలా చేసి.. చూపుతున్న వైనం.. ఓ విప్లవం. అందుకే.. పవన్.. ఏపీ రాజకీయాల్లో.. ఊహకందని విప్లవం.

## 1800 ఎకరాలకు భూసేకరణ

చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఆర్డీఏ పరిధిలో ఇంకా 1800 ఎకరాలు భూ సమీకరణ చేపట్టాల్సి ఉన్నందున రైతులు ముందుకు రాకుంటే భూ సేకరణ చేయాలని నిర్ణయించారు. ఈ 1800 ఎకరాలు పెండింగ్ ఉండటం వలన అనేక కీలక ప్రాజెక్టులు ముందుకు సాగేందుకు ఇబ్బందులు తలెత్తున్నాయని సమావేశం నిర్ణయించింది. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రైతులకు ఇప్పటికి భూ సమీకరణకు అవకాశం ఇస్తున్నామని, భూ సమీకరణకు సహకరిస్తేనే వారు లాభ పడతారని మంత్రి నారాయణ వెల్లడించారు. లేదంటే భూ సేకరణకు ప్రభుత్వం వెళ్తుందని స్పష్టం చేశారు.

**స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు:** గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు 7 దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనుల టెండర్లకు సీఆర్డీఏ అథార్టీ ఆమోదం తెలిపింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్?పాత్?ల నిర్మాణంలో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. 7 ఏళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు సీఎంకి వివరించారు. రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్?లైన్స్?కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదం తెలిపింది. ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా: రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. అలానే అధికారులు ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్? ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు.

**వైఎస్సార్సీపీ నేతల విష ప్రచారానికి దీటుగా**
**మంత్రి అచ్చెన్నాయుడు ఘాటు వ్యాఖ్యలు**

రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలిచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలన్నారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని సూచించారు.

## ప్రతి 50 కిలోమీటర్లకు

ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా అనేక చర్యలు చేపట్టాం. ఏఐ క్వాంటం వ్యాలీ పరిధి రోజు రోజుకు పెరుగుతోంది. డ్రోన్లు రోబోటిక్స్, ఐవోటీ, సెన్సార్స్ ను వాడుకుంటున్నాం. ప్రతి రంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ప్రారంభించినట్లు సీఎం వివరించారు. వన్ ఫ్యామిలీ, వన్ అంట్రపెన్యూర్ అనేది నా లక్ష్యం. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటి నుంచో కోరుతున్నా.. గంగా నుంచి కావేరి వరకు నదులను అనుసంధానం చేయాలని సీఎం చంద్రబాబు ఆకాక్షించారు. రాష్ట్రంలో సుదీర్ఘంగా 1053 కి.మీ. తీర ప్రాంతం ఉంది. ఇంత సుదీర్ఘ తీర ప్రాంతం మనకు పెద్ద ఆస్తి, ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90 శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరుకులు పంపిణీ చేయొచ్చు. రైలు కనెక్టవిటీలో ఏపీ చాలా అనుకూలం. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్ కోస్ట్ ప్రాంతంలో మన రాష్ట్రానిదే అగ్రస్థానం కావాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 6 పోర్టులు ఉన్నాయని, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. 2047 నాటికి తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఫార్మా, అక్వా ఉత్పత్తుల ఎగుమతిలో మన రాష్ట్రానిదే అగ్రస్థానం, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ వృద్ధి చెందుతున్నాం, మన పోర్టుల అభివృద్ధికి సమజసిద్ధ వనరులు ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. షిప్ బిల్డింగ్ విషయంలో మన దేశం చాలా వెనుకబడి ఉంది అని చంద్రబాబు చెప్పారు. ఎయిర్ కార్గో అభివృద్ధి చేయాలని లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులకు సీఎం పిలుపునిచ్చారు.

## రైతుకు తప్పనున్న తిప్పలు

ఎంపిక చేయాలని కేంద్రాన్ని, యూఐఏని కోరారు. రెవెన్యూ శాఖ కూడా స్వచ్ఛందంగా ముందుకు రావడంతో దానికి బాధ్యతలు అప్పగిస్తూ యూఐఏ, కేంద్రం ఆదేశాలిచ్చాయి. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం కూడా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సేవలను కొనసాగించేందుకు రెవెన్యూ శాఖ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) సహకారం తీసుకోనుంది. తాజా నిర్ణయంతో ప్రతి తహశీల్దార్ కార్యాలయం పరిధిలోనే రైతులు, భూయజమానుల కోసం ఆధార్ సేవల కేంద్రం ఏర్పాటు కానుంది. ఇది అమల్లోకొస్తే, మండల రెవెన్యూ కార్యాలయాల్లోనూ వెబ్‌ల్యాండ్‌లో రైతుల భూములకు వారి ఆధార్‌ను అనుసంధానం చేస్తారు. దీనివల్ల రైతులు ప్రైవేటు ఏజెన్సీల చుట్టూ తిరిగే బాధ తప్పుతుంది. ఈ సేవలందించేందుకు రెవెన్యూ శాఖ చట్టబద్ధమైన ఫీజులు వసూలు చేస్తుంది.

రైతు ఏం చేయాలి..?

రైతుల భూములకు ఆధార్ అనుసంధానం ఇప్పుడు తప్పనిసరైంది. సెంటు భూమి ఉన్నా దాని రికార్డుతో రైతు ఆధార్ అనుసంధానం చేయాలి. తాజా పరిణామాలతో రైతులు మండల రెవెన్యూ ఆఫీసులకు వెళ్లినప్పుడు తమ భూమి రికార్డుతో ఆధార్ అనుసంధానం కోరుతూ దరఖాస్తు ఇవ్వాలి. ఆ వెంటనే అక్కడి అథెంటికేషన్ కేంద్రంలో సంబంధిత రైతు వేలిముద్రలు, ఐరిసడేటా తీసుకుంటారు. ఆధార్ డేటాను సరిపోల్చి రైతు ఆధార్ నంబర్‌ను వెబ్‌ల్యాండ్‌లోని భూమి రికార్డుతో అనుసంధానం చేస్తారు. రానున్న రోజుల్లో దీనిని మరింత సులభమైన ప్రక్రియగా మారుస్తామని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

## రోడ్డెక్కిన నిరసన

జరిగిన పరిణామాలు భిన్నంగా ఉన్నాయి. ఆమెపై జరిగిన దాడి కేవలం కార్యకర్తల ఆగ్రహంలా కాకుండా, పార్టీలోని ఉన్నత స్థాయి నాయకత్వం నుంచి వచ్చిన వ్యూహాత్మక ఆదేశాల ఫలితంగానే జరిగిందన్న అనుమానాలు బలపడుతున్నాయి. సోషల్ మీడియాలో నిన్నటివరకు "తెలంగాణ బతుకమ్మ"గా కీర్తించిన వాళ్లే, ఇప్పుడు ఆమెను ఎద్దేవా చేయడం దీనికి ఒక నిదర్శనం. ఇది కవితను పార్టీలో పూర్తిగా ఒంటరిని చేసి, ఆమెను బలహీనపరచడానికి జరుగుతున్న ప్రయత్నంగా కనిపిస్తోంది. కవిత భవిష్యత్ ప్రణాళికలు, భవిష్యత్ పై చర్చ కవిత సస్పెన్షన్ తర్వాత ఆమె తదుపరి అడుగు ఏమిటన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆమె నిజంగానే కొత్త పార్టీని స్థాపిస్తుందా, లేక బీఆర్ఎస్ పై ఒత్తిడి పెంచి తన ప్రాధాన్యతను నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తుందా అన్నది వేచి చూడాలి. మరోవైపు, ఈ పరిణామాల నేపథ్యంలో హరీశ్ రావుకు బీఆర్ఎస్ లో ప్రాధాన్యం పెరుగుతోందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కవితపై జరుగుతున్న సమన్వయ దాడి, హరీశ్ రావు వర్గానికి పార్టీలో మరింత ప్రాధాన్యత లభించడం ఈ వాదనకు బలం చేకూరుస్తున్నాయి. మొత్తంగా కవిత సస్పెన్షన్ బీఆర్ఎస్ పార్టీలో ఒక కొత్త శకానికి నాంది పలికింది. హరీశ్ రావు వర్సెస్ కవిత పోరు భవిష్యత్తులో పార్టీ గమనాన్ని, తెలంగాణ రాజకీయాలను గణనీయంగా ప్రభావితం చేయనుంది. కవితకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ వ్యూహాత్మక దాడి, ఆమె ఎలాంటి కౌంటర్ ఇస్తుందన్న దానిపైనే పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఆమె సొంత పార్టీని స్థాపిస్తుందా, లేక తిరిగి పార్టీ హైకమాండ్‌తో రాజీ పడుతుందా అన్నది కాలమే నిర్ణయించాలి.

**కుదురు లేని కవిత!** బీఆర్ ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన కేసీఆర్ తనయ, జాగృతి నాయకురాలు కవిత రాజకీయాలు ఎలాంటి మలుపు తిరుగుతా యి? ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చగా మారింది. బీఆర్ ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన కేసీఆర్ తనయ, జాగృతి నాయకురాలు కవిత రాజకీయాలు ఎలాంటి మలుపు తిరుగుతా యి? ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చగా మారింది. పార్టీలో ఆది నుంచి ఫైర్ బ్రాండ్ నాయకురాలిగా వ్యవహరించిన కవిత.. ఇప్పుడు తన దూకుడుతోనే తనకు చేటు తెచ్చుకున్నారన్న వాదన వినిపిస్తోంది. డియర్ డాడీ లేఖకు ముందు.. తర్వాత కూడా.. కవిత సెంట్రిక్‌గా రాజకీయాలు సాగుతున్నాయి. ఢిల్లీమద్యం కుంభకోణంలో చిక్కుకున్నప్పుడు.. కేసీఆర్.. ఆమెను హెచ్చరించారన్న వార్తలు వచ్చాయి. రోడ్డెక్కిన నిరసన మద్యం గొడవ.. అసలు మనకు ఎందుకు?అని కేసీఆర్ తన కుమార్తెను ప్రశ్నించారన్న చర్చ జరిగింది. అయితే.. ఆమె వినిపించుకోలేదని.. ఫలితంగానే జైలుకు వెళ్లాల్సి వచ్చిందని కూడా పార్టీలో చర్చసాగింది. ఆ తర్వాత బెయిల్ దక్కించుకోవడం తోపాటు.. బయటకు రావడం వెనుక కూడాకేసీఆర్ ఉన్నారు. ఇది నిర్వివాదాంశం. అయితే.. పార్టీలో తనకు ప్రాధాన్యం లేకుండా పోయిందన్నది కవిత ఆవేదన. పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత.. మండలి సభ్యురాలిగా ఉన్న కవిత.. తనకు మండలిలో బీఆర్ పక్ష నాయకురాలి పదవిని ఆశించారు. కానీ, కేసీఆర్..ఆమెకు ఆ పదవి ఇవ్వలేదు. ఇదేసమయంలో పార్టీలో తనకు కేటీఆర్‌తో సమానంగా మరేదైనా పదవిని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పోలీసుల సోదాలు

పత్రికలో తాజాగా ప్రచురితమైన కథనం పై పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. "పైసామే ప్రమోషన్" శీర్షికన ప్రచురించిన ఈ కథనంలో, పోలీసు శాఖలో పదోన్నతుల కోసం డబ్బులు లావాదేవీ జరుగుతున్నట్లు ఆరోపణలు చేస్తూ రాయడం జరిగింది. ఈ నేపథ్యంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు స్వయంగా ముందుకు వచ్చి సాక్షి ఎడిటోరియల్ సిబ్బందిపై అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ కథనం ద్వారా రాష్ట్ర డీజీపీని కించపరుస్తూ, పోలీస్ వ్యవస్థపై అవినీతి మచ్చ మోపే ప్రయత్నం జరిగిందని ఆయన ఆరోపించారు. ఫిర్యాదు అందుకున్న తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు

### మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి





కందుకూరు ప్రతినిధి

పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మునిసిపల్ కమిషనర్ పి.కృష్ణ మోహాన్ రెడ్డి తెలిపారు. మంగళవారం పురపాలకసంఘం పరిధిలోని శంఖవరం, ఇందిరాకాలని, బి.సి కాలని, కొత్తూరు ప్రాంతాలలో కమీషనర్ పర్యటించి పారిశుధ్యానికి సంబంధించిన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలోని డ్రైనేజ్ కాలువల ద్వారా మురుగు నీరు నిలువ లేకుండా ఉండేందుకు గ్యాంగ్ వర్క్ ద్వారా పనులు చేపట్టాలని శానిటరీ సెక్రెటరీలకు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో పట్టణంలోని మురుగు నీరు, వర్షపు నీరు ఎక్కడ నిల్వలేకుండా సజావుగా పారే విధంగా ప్రణాళికలతో తగు చర్యలు తీసుకుంటున్నామని తెలియచేశారు. శంఖవరంలో ప్రధాన కాలువ గుండా నీరు వెళ్లేందుకు ప్రొక్లయిన్ ద్వారా పనులు చేపట్టారు. ప్రధాన కాలువలలో ఉన్న వ్యర్థాలను, పిచ్చి మొక్కలను వెంటనే తొలగించవలసినది సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పట్టణ ప్రజలు వ్యర్థాలను రోడ్ల మీద మరియు డ్రైనేజ్ కాలువలలో వేయవద్దని, పారిశుధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోతకు గురవుతున్న యేటి ఒడ్డు

## స్పందించని అధికారులు..భయాందోళనలో ప్రజలు



**వి మాడుగుల, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ఏటి ఒడ్డు కోతకు గురి కావడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన మధ్య నలిగిపోతున్నారు. అనకాపల్లి జిల్లా మాడుగుల మండలంలోని వంటర్ల పాలెం గ్రామ సమీపాన తాచేరు నది ప్రవహిస్తుంది. నది కి ఒక వైపున వంటర్లపాలెం గ్రామం ఉండడంతో ఏటి గట్టు కాస్త కోతకు గురవుతుండడంతో గ్రామస్తులు క్షణం క్షణం భయం భయంగా గడుపుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాచ్చేరు కాస్త ఉధృతంగా ప్రవహిస్తోంది. గట్టుపై ఉన్న ఓ పాక కొట్టుకుపోగా ప్రస్తుతం ఒక ఇల్లు పక్కన ఉన్న చెట్లు కొట్టుకుపోయే స్థితికి చేరుకున్నాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన మధ్య నలిగిపోతున్నారు. గట్టు కాటిస్తా కొట్టుకుపోతే నీరంతా గ్రామం పై పడుతుందని పంట పొలాలు సర్వనాశనం అవుతాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి గట్టు కొట్టుకుపోకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### వైయస్ రాజశేఖర్ రెడ్డి

# ఆశయ సాధనకు కృషి చేయాలి



**చీడికాడ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సి డి సి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, చీడికాడ ఎంపీపీ కురచా జయమ్మ కోరారు. మంగళవారం రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను చీడికాడ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి భూమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని. రాష్ట్ర ప్రజలకు ఉచితంగా వైద్యం అతి వేగంగా అందించేందుకు. 104, 108, ఆరోగ్యశ్రీ వంటి పథకాల రూపొందించి అమలు చేయడమే కాకుండా, పూరి గుడిసెల్లో ఉంటున్న అనేక కుటుంబాలకు స్లాబ్ ఇల్లు నిర్మించుకునేలా ఇందిరమ్మ పథకం అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఇదే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి ప్రజామనిషిగా ప్రజానేతగా ప్రతి ఒక్కరి గుండెల్లో శరగని ముద్ర వేసుకున్నారన్నారు. అటువంటి మహానేత ప్రస్తుతం మనలో లేకపోయినా ఆయన అమలుపరిచిన పథకాలు తరతరాలుగా ప్రజల మనసుల్లో ఉండిపోతాయన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు, యూత్ అధ్యక్షుడు సోమనాయుడు, ఉపాధ్యక్షుడు పరవాడ మహేష్, తోపాటు మండలంలోని వైసీపీ కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

### డుంబ్రిగూడలో ఘనంగా

# వైయస్ఆర్ 16వ వర్ధంతి



**డుంబ్రిగూడ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండల కేంద్రంలో మహానేత, అపర భగీరథుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ రాజన్న అంటూ నినాదిస్తూ ర్యాలీనిర్వహించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పాలు రొట్టెలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పాంగి పరశురాం, ఎంపీపీ, జడ్పిటిసిలు బాగా ఈశ్వరి, చటారి జానికమ్మ మాట్లాడుతూ పేదల పెన్నిధి 108, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు ప్రదాత, మహోన్నత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం'

## సిహెచ్‌లో కార్యక్రమం



**కొవ్వూరు, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిల చెల్లింపుకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీజిఈఏ పిలుపు మేరకు, మంగళవారం మధ్యాహ్నం కొవ్వూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమం నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి ఏపీజిఈఏ కొవ్వూరు శాఖ ఉపాధ్యక్షులు జి. అనిత, మణి ప్రభావతి, నాగవాణి నాయకత్వం వహించారు. ఏపీజిఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ రూపొందించిన వీడియో సందేశాన్ని ఈ సందర్భంగా ప్రదర్శించారు. అందులో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించవలసిన రూ. 25 వేల కోట్ల బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ?ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీజిఈఏ జిల్లా అధ్యక్షుడు పి. గిరి ప్రసాద్ వర్మ మాట్లాడుతూ, పెండింగ్ డి.ఏ.లు, బకాయిల చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి తమ సంఘం పోరాడుతోందని తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పే రివిజన్ కమిషన్ ( పిఅర్ సి )ను నియమించాలని తమ సంఘం డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగులను సమాయత్తం చేస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్వవ్యాప్తంగా విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలపై కూడా తమ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తులు సమర్పించిందని తెలియజేశారు.?ఏపీజిఈఏ జిల్లా ఉపాధ్యక్షులు పి. రవికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి స్వయంగా చొరవ తీసుకోవాలని సూచించారు. కేవలం వ్యక్తులు సమస్యలు పరిష్కరిస్తారనే కబుర్లు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు.?ఏపీజిఈఏ కొరుకొండ తాలూకా శాఖ కార్యదర్శి భగవాన్ దాస్ మాట్లాడుతూ, ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు పడుతూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు తమ సమస్యలను ఏపీజిఈఏ నాయకులకు వివరించారు. ఆకాశ రామన్న పిటిషన్లపై విచారణ జరిపే సంస్కృతి వైద్య ఆరోగ్య శాఖలో నెలకొనడం పట్ల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులతో సమావేశమై తగు కార్యాచరణను ప్రకటించాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు.



### చెడు మార్గాలను వీడండి

# కొలువుల వైపు అడుగు పెట్టండి

### చీడికాడ ఎస్సై బి సతీష్

**చీడికాడ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** యువకులు చెడు మార్గం వైపు దృష్టి పెట్టకుండా కొలువుల వైపు అడుగు వేయాలని చీడికాడ ఎస్సై బి సతీష్ సూచించారు. మండలంలోని బైలపూడిలో ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన గంజి రవి, గాడి అనిల్ కుమార్, రొప్పల త్రినాధులను మంగళవారం గ్రామంలోని జన సైనికుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామం పై చెడు ప్రసారం ఉందని, అయితే ప్రస్తుతం అనేకమంది యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని, అదే లక్ష్యంతో యువకులు యువత దృష్టి పెట్టి కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే జీవితాంతం హాయిగా, సమాజంలో గౌరవంగా జీవించగలమన్నారు. కష్టపడకుండా వచ్చే సొమ్ము నిలబడదని దానివల్ల సమాజంలో చెడ్డపేరు తప్పదు అన్నారు. నేడు కష్టపడి చదువుకొని డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటి ఉపాధ్యాయ కొలువుల్లో అడుగుపెట్టే మీరు విద్యార్థుల నడవడికను మంచి మార్గం వైపు పయనించేలా చూసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి హితవు పలికారు. కార్యక్రమంలో ఆచార్య ముద్రు ముత్యాల నాయుడు, జనసేన నేతలు ముద్రు ఈశ్వరరావు, జీవి మూర్తి, సర్పంచ్ భర్త, సత్యనారాయణ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### దివంగత నేత

# వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

## నివాళులర్పించిన మాజీ మంత్రి గుడివాడ



**చోడవరం, ప్రజలకు చేరువ ప్రతినిధి :** దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ చోడవరం కొత్తూరు జంక్షన్ లో గల వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ దివంగత మహానేత ఆశయాలు కొనసాగించేందుకు కృషి చేద్దామన్నారు. రాజన్న కలలు కన్న జగనన్న రాజ్యం వస్తేనే, అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారిశెట్టి విజయ శ్రీకాంత్ ఎంపీపీ గాడి కాసులమ్మ, వైసిపి జిల్లా యూత్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకటేష్, మండల అధ్యక్షుడు డివిఆర్, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ (సత్య), వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు వెంపలి ఆనందేశ్వరరావు, ఏడువాక సత్యారావు, గూనూరు శంకర్రావు , మండల యుత్ ప్రెసిడెంట్ పల్లా ధనాజీ, బొడ్డు శ్రీరామూర్తి వైసీపీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### వాడ వాడలా జననేతకు

# జన్మదిన శుభాకాంక్షలు



**చోడవరం, ప్రజలకు చేరువ ప్రతినిధి :** జనసేన పార్టీ అధ్యక్షుడు మహానేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమాన లోకం మంగళవారం వాడవాడలా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు స్థానిక పార్టీ కార్యాలయంలో బర్త్ డే కేక్ కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంచారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు. పేదలకు మహిళలకు వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి పి. వి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ తమ అధినేత ఆశయాలు కొనసాగించేందుకు జన సైన్యం ఎన్నడూ ముందుంటుందని తెలిపారు. సేనాని ఆనతి మేరకు ప్రజాసేవకే అంకితమన్నారు. అనంతరం అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రామ అప్పారావు, చోడవరం పి.ఏ.సి.ఎస్. అధ్యక్షుడు గూనూరు మూలు నాయుడు, కరణం శేఖర్, సియాద్రి జగదీష్, నందవరపు రమాదేవి, బండి గోపి, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆదేశాలతో

# ఎరువుల దుకాణాలపై పోలీస్ తనిఖీలు

### ఎరువులు పక్కదారి పట్టిస్తే చట్టపరంగా చర్యలు

### ఎరువుల దుకాణ దారులకు పోలీస్ హెచ్చరిక



**సింగరాయకొండ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడం తో రైతులకు అత్యంత అవసరమైన ఎరువులు ప్రధానంగా యూరియా వంటి వాటి అక్రమ నిల్వలకు పాల్పడినా పక్కదారి పట్టించినా చట్టపరంగా చర్యలు తప్పవని సింగరాయకొండ పోలీస్ లు ఎరువుల దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు. మంగళ వారం ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ఎరువుల దుకాణాల ను ఎస్సై బి మహేంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాల నిర్వాహకులను అడిగి వారి దుకాణాల లో ఎరువుల నిల్వలు, ఎరువుల గురించి ఆరా తీశారు. షాపులు, ఇతర నిల్వ ప్రాంతాలలో ఉన్న ఎరువులు, రికార్డ్ లను పరిశీలించారు. సింగరాయకొండ పరిధిలో రైతులకు అందుబాటు లో ఉన్న అవసరమైన ఎరువులు ఎక్కడా నల్ల బజారుకు తరలించినా కృత్రిమ కొరత సృష్టించినా చట్టపరమైన చర్యలకి గురికావాల్సి వస్తుందని పోలీస్ హెచ్చరించారు. ఎరువుల వ్యాపారులు మండల పరిధిలో రైతులకు సహకరించాలని అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని ఎస్సై మహేంద్ర కోరారు.

### హనుమాన్ మాన్యుసూక్త

# హెూమం, లక్ష గరికె పూజలు

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ





**చోడవరం, ప్రజలకు చేరువ ప్రతినిధి :** మండలంలోని పి.ఎస్ పేట బ్రాహ్మణ వీధి లో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏడవ రోజైన మంగళవారం హనుమాన్ మన్యుసూక్త హెూమం, లక్ష గరికె పూజలు చేయించి, పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆలయ చైర్మన్ పుత్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. సుందరకాండ, హనుమాన్ చాలీసా పారాయణం జరిపినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దీక్షాపరులుచే వేద స్మార్త ఆగమ శాస్త్ర రీత్యా ల క్ష గరికె పూజలు, హెూమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాల చార్యులు, గోవిందా చార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులు, గణేష్ దీక్షాపరులుచే శ్రీ లక్ష్మీ గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేక ములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తు న్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుంటూరు సత్యనారాయణ, విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

## 33 యూనిట్ల రక్తం సేకరణ



**చీడికాడ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. మండలంలోని బైలపూడిలో జనసేన నేతలు ఆధ్వర్యంలో విశాఖ రక్తదాన శిబిరం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 33 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొగా వైద్య సిబ్బంది వారి నుండి 33 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. చీడికాడ మండల జనసేన పార్టీ అధ్యక్షులు జీవీ మూర్తి, పార్టీ సీనియర్ నాయకులు ముద్రు ఈశ్వర్ మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ విసి ముద్రు ముత్యాల నాయుడు, ఎస్సై బి సతీష్ చేతుల మీదుగా రక్తం దానం చేసిన యువకులకు పండ్లు ఓఆర్ఎస్ పానీయాలు అందించారు. ఈ సందర్భంగా ముత్యాల నాయుడు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే మరొకరి కి ప్రాణం పోయడం అంటూ కొనియాడారు, ప్రతి ఏడాది ఈ గ్రామంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించి మరొకరికి ప్రాణదాతలుగా నిలుస్తున్న యువకులను అభినందించారు. ఈ గ్రామంలో యువకులు ఈ విధంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినం దనీయమని, ఇలానే సేవా కార్యక్రమాలు సైతం యువకులు నిర్వహించాలని ఎస్సై బీ సతీష్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాజి ముగ్గుల సత్యనారాయణ, జనసేన సైనికులు యువకులు, పాల్గొన్నారు.

### పరిశుభ్ర పట్టణానికి

# ప్రజలు భాగస్వామ్యం కావాలి

## చైర్ పర్సన్ రత్నకుమారి



**కొవ్వూరు ప్రజలకు చేరువ ప్రతినిధి :** కొవ్వూరుపట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ సిబ్బందితో ప్రజలు సహకరించాలని కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి కోరారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని ఎనిమిది, తొమ్మిది, పది వార్డులలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందితో గ్యాంగ్ వర్క్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని, డ్రైనేజీలలో చెత్తను వేయడం వల్ల చెత్త పేరుకుపోయి డ్రైనేజీలలో మురుగునీరు నిలిచిపోతుందన్నారు. ప్రతి వార్డులోనూ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నారని, అయినప్పటికీ ప్రజలు చెత్తను రోడ్డుపైన డ్రైనేజీలలో వేయడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఖాళీ స్థలాలలో మొక్కలు పెరిగి విష పురుగులు చేరుతున్నాయని, ఖాళీ స్థలాల యాజమానులు ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ మేస్త్రిలు రాజన్న, అప్పారావు, రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఉద్యోగులకు సన్మానం



**వి మాడుగుల, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ సంబంధించిన ఉద్యోగులు కార్మికులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాడుగుల పట్టణంలోనీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జనసేన నేత రోబ్బా మహేష్ ఆధ్వర్యంలో,పవన్ కళ్యాణ్ కు సంబంధించిన శాఖల ఉద్యోగులకు, పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు, పుట్టా గంగయ్య, వడ్డాది వరలక్ష్మి, దంగేటి సూర్య రావు, మాడుగుల కోపరేటివ్ అధ్యక్షులు కొట్నాల త్రినాథ్, కోడూరు కోపరేటివ్ అధ్యక్షులు పడాల చాణిక్య, కోటపాడు కోఆపరేటివ్ అధ్యక్షులు పిల్ల నాయుడు, వీరవిల్లి కోపరేటివ్ అధ్యక్షులు తలారి రమేష్, చీడికాడ మండల సీనియర్ నాయ కులు ముర్రుఈశ్వర రావు, దేవరాపల్లి మండల అధ్యక్షులు రామ్మూర్తి, పట్టణానికి సంబంధించిన టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, మాడుగుల మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన అధికారులు



**పొన్నలూరు, ప్రజలకు చేరువ ప్రతినిధి :** పొన్నలూరు టౌన్ లో గల ఎరువుల దుకాణాలను అధికారుల బృందం ఆకస్మితంగా తనిఖీ చేసింది. ఒంగోలు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు పొన్నలూరు ప్రైవేట్ ఎరువుల షాపులలో పొన్నలూరు మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొన్నలూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ ఐ) కట్టా.అనుక్ ఆకస్మిక తనిఖీ చేశారు. షాపులలో నిల్వ, పట్టికలో ఉన్న ఎరువుల నిల్వలను, ధరలను పరిశీలించి ,భౌతికంగా, ఈ పాస్ మిషన్లో ఉన్న స్టాక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ డీలర్లు తప్పని సరిగా స్టాక్ బోర్డు లో ఎప్పటికప్పుడు స్టాక్ నిల్వలను చూపిస్తూ, ఎం. ఆర్.పి ధరలకే అమ్మాలని, రైతుకి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని , అలాగే ఎరువులను సరాపరా చేసే వారి నుండి ఫారం ( 0)ఓ తీసుకోవాలని సూచించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ మాట్లాడుతూ యూరియా డిమాండ్ ఎక్కువ ఉన్నందున డీలర్లు రైతులకు అధిక ధరలకు అమ్మకూడదని, అలాగే రైతులకు కొనుగోలు రసీదు ఇవ్వాలని తెలియజేసారు.వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండలంలోని డీలర్లు అందరూ 1985 ఎరువుల చట్టం ప్రకారం వ్యాపారం చేయాలని లేనిచో వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## వాడవాడలో వైఎస్ఆర్‌కు ఘన నివాళి



**కందుకూరు, ప్రజలకు చేరువ ప్రతినిధి :** దివంగత మహానేత జలయజ్ఞ ప్రదాత రైతు బాంధవుడు బడుగు బలహీన వర్గాల పేదల పాలిట పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన మండలాల్లో పట్టణంలో ఘనంగా జరిగిన పలు సేవా కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి. మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మండలాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొని డాక్టర్ వైఎస్ఆర్ దివ్య స్మృతికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ అంటేనే సంక్షేమం గుర్తొస్తుందని పేదలను కంటికి రెప్పలా కాపాడిన తండ్రిలా మహానేత కనపడతారని కొనియాడారు. వైయస్సార్ కుమారుడుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిని సంక్షేమాన్ని సామాజిక న్యాయాన్ని అందించి తండ్రిని మించిన తనయుడు గా పేరు తెచ్చుకున్నారు అని అన్నారు. కందుకూరు పట్టణము మండలం అధ్యక్షులు షేక్ రఫీ ఈదర రమేష వలేటి వారి పాలెం మండల అధ్యక్షులు అనుమోల లక్ష్మీనరసింహ లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్ రెడ్డి,గుడ్లూరు మండల అధ్యక్షులు కాపులురి కృష్ణ, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు తదితరులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయ కులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు వైఎస్ఆర్ అభిమానులు జగనన్న అభిమానులు విరివిగా పాల్గొని వైయస్సార్ కు జోహార్లు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.

## ముప్పాళ్ళ సింగరబొట్లవారిపాలెంలో పొలం పిలుస్తోంది







**పొన్నలూరు, ప్రజలకు చేరువ ప్రతినిధి :** పొన్నలూరు మండలంలోని ముప్పాళ్ళ,సింగరబోట్లవారిపాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి పంటకూ పంట నమోదు కార్యక్రమం సంబంధిత వ్యవసాయ సహాయకులు ద్వారా చేసుకోవాలని సూచించారు . ఖరీఫ్ రబీ సీజన్లో వేసే ప్రతి కౌలు రైతు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు వేసే పంటను తెలియజేసి, గ్రామ రెవెన్యూ అధికారులు ద్వారా కౌలు ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చునని, తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు,ఎరువులు, ధాన్యం అమ్ముకోవడానికి, ప్రకృతి వైపరిత్యాల వల్ల వచ్చే పంట నష్టం లేదా పంట పండకపోతే ఇన్సూరెన్స్, బ్యాంకు నుండి పంట రుణాలు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను పొందవచ్చుని తెలిపారు.అన్నదాత సుఖీభవ లో లబ్ది పొందని రైతులు చనిపోయిన వారు, తప్పుగా ఆధార కార్డ్ లింక్ అయినవారు, బ్యాంక్ లో ఎన్ పి సి ఐ కాని రైతులు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి సచివాలయం లో సరిచేసుకోవాలి సూచించారు.ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ గ్రామ వ్యవసాయ సహాయకులు వి.రాకేష్ కుమార్ రెడ్డి,ఎం పి ఈ ఓ. కె.శ్రీదేవి, సింగరబోట్లవారిపాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు కె.చంద్రిక, పశు వైద్య సహాయకులు ఎ.తేజస్విని ఆయా గ్రామాల పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి



**కనిగిరి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధి 4వ వార్డు చింతలపాలెం లో గల వైయస్ఆర్ విగ్రహానికి కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు పార్టీ శ్రేణులు నివాళులు కలిసి ఘనంగా అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోషేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, వై యం ప్రసాద్ రెడ్డి, వై సరిత , చింతగుంట్ల సాల్మన్ రాజు, పులి శాంతి, తమ్మనేని సుజాత, షేక్ జాస్మిన్ షఫీ ఆజాద్ ,సూరసాని మోహన్ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కటికల వెంకటరత్నం, రామనబోయిన శ్రీనివాసులు, నక్క రామకృష్ణ, పాపసాని కృష్ణారెడ్డి, కోలగాని సుబ్బయ్య, మూల శ్రీనివాసులురెడ్డి, పాపసాని చంద్రమౌళి రెడ్డి, మండాది కృష్ణారెడ్డి, దేవకీ రాజు, రాచపూడి మాణిక్యరావు,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, కంటు గురవయ్య, బత్తుల మాలి,పలుకూరి భాస్కర్, ముల్లంగి శ్రీహరి రెడ్డి, గోగుల కోటేశ్వరరావు, సంగు వెంకటేశ్వర రెడ్డి, ముద్దా బాబు, వడ్డే రవి, ఏకుల వెంకటసుబ్బారెడ్డి, రాపూరి అంజయ్య, సిగా కృష్ణారావు, బచ్చు వెంగళరావు గుప్తా, దర్శి సుబ్రహ్మణ్యం, రాచర్ల నరేష్, దర్శి ఫణి బాబు, దరిశి ఫణి కుమార్ గుప్తా, తూము వెంకటకృష్ణారెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, నాలి వెంకటేశ్వర్లు, షేక్ రహీం భాష, పాపను బోయిన నాగేశ్వరరావు , వెంగయ్య, దద్దాల రాములు,తూము వెంకటేశ్వర రెడ్డి, వంకదారి రాజా, షేక్ కరీం, షేక్ నాగూర్ వలి, షేక్ రెహమాన్ బాషా, చింతకుంట్ల కిషోర్ బాబు, మార్తాల వెంకటేశ్వర రెడ్డి, గోడి నారాయణరెడ్డి, షేక్ రహీం భాష, కన్నెటి సుబ్బారెడ్డి, గుదే రమణయ్య చౌదరి,అయిమల్ల నాగమణి, షేక్ షకీల, నెలకుర్తి మహేశ్వరి, మద్దిశెట్టి భారతి, ఇండ్ల పర్వీన్ భాను, మీనిగ రాధ, కోటమ్మ, సుస్మిత, లక్ష్మి, అత్యల ఇసాక్, షేక్ సంధాని భాష , రాపూరి మురళి, తమ్మనేని వెంకటరెడ్డి, ద్వారశిల శేషిరెడ్డి , ఎర్రబల్లి శౌరి, పాపబత్తిన నాగేశ్వరరావు, షేక్ ఖాదర్ జిలాని, తిండి కాశిరెడ్డి, గుడిమెట్ల వెంకట్రావు, కల్లూరి రవీంద్రారెడ్డి, మారెళ్ళ వెంకటేశ్వరరెడ్డి, షేక్ మీరావాలి, రాళ్ల చాంద్బాషా, పొంకం చిన్నయోగి, బ్రహ్మయ్య, పాపం పోయిన నాగరాజు, చీమలదిన్నె శివ, షేక్ బాజీ, మితికాల తిరుపతయ్య, కుమ్మరి కుంట బాబు, శిలం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గార్ల పేట రోడ్డులో ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి



**కనిగిరి, ప్రజలకి చేరువ, ప్రతినిధి :** దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా కనిగిరి గార్లపేట రోడ్డు లో గల వైయస్ఆర్ విగ్రహానికి కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు పార్టీ శ్రేణులు ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగనేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల కోసం నిరంతరం కృషి చేసిన ఏకైక వ్యక్తి అని ఆయన అన్నారు. అంతేకాకుండా పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక రాజశేఖర్ రెడ్డి కి దక్కిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి వై యం ప్రసాద్ రెడ్డి, వై సరిత , చింతగుంట్ల సాల్మన్ రాజు, పులి శాంతి, తమ్మనేని సుజాత, షేక్ జాస్మిన్ షఫీ ఆజాద్ ,సూరసాని మోహన్ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,కటికల వెంకటరత్నం,చింతం శ్రీనివాసులు, రామనబోయిన శ్రీనివాసులు, మండాది కృష్ణారెడ్డి, దేవకీ రాజు,రాచపూడి మాణిక్యరావు, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, కంటు గురవయ్య, బత్తుల మాలి,పలుకూరి భాస్కర్, ముల్లంగి శ్రీహరి రెడ్డి, గూడూరి అబ్రహం లింకన్, ఏకుల వెంకటసుబ్బారెడ్డి, రాపూరి అంజయ్య, సిగా కృష్ణారావు, బచ్చు వెంగళరావు గుప్తా, దర్శి సుబ్రహ్మణ్యం, రాచర్ల నరేష్, దర్శి ఫణి బాబు, దరిశి ఫణి కుమార్ గుప్తా, తూము వెంకటకృష్ణారెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, నాలి వెంకటేశ్వర్లు, షేక్ రహీం భాష,తూము వెంకటేశ్వర రెడ్డి, వంకదారి రాజా, షేక్ కరీం, షేక్ నాగూర్ వలి, షేక్ రెహమాన్ బాషా, చింతకుంట్ల కిషోర్ బాబు, మార్తాల వెంకటేశ్వర రెడ్డి, గోడి నారాయణరెడ్డి, షేక్ రహీం భాష, కన్నెటి సుబ్బారెడ్డి, గుదే రమణయ్య చౌదరి,అయిమల్ల నాగమణి, షేక్ షకీల, నెలకుర్తి మహేశ్వరి, మద్దిశెట్టి భారతి, ఇండ్ల పర్వీన్ భాను, మీనిగ రాధ, కోటమ్మ, సుస్మిత, లక్ష్మి, అత్యల ఇసాక్, షేక్ సంధాని భాష , రాపూరి మురళి, తమ్మనేని వెంకటరెడ్డి, ద్వారశిల శేషిరెడ్డి , ఎర్రబల్లి శౌరి, పాపబత్తిన నాగేశ్వరరావు, షేక్ ఖాదర్ జిలాని, తిండి కాశిరెడ్డి, గుడిమెట్ల వెంకట్రావు, కల్లూరి రవీంద్రారెడ్డి, మారెళ్ళ వెంకటేశ్వరరెడ్డి, షేక్ మీరావాలి, రాళ్ల చాంద్బాషా, పొంకం చిన్నయోగి, బ్రహ్మయ్య, పాపం పోయిన నాగరాజు, చీమలదిన్నె శివ, షేక్ బాజీ, మితికాల తిరుపతయ్య, కాసుల బాలయ్య, వరి మడుగు రమణారెడ్డి, కుమ్మరి కుంట బాబు, గురవయ్య, శిలం శివారెడ్డి, షేక్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## జనసేనాని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**లింగసముద్రం, ప్రజలకి చేరువ ప్రతినిధి :** లింగసముద్రం మండలం లింగసముద్రం పంచాయతీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు, యువ నాయకులుఇంటూరి నాగేశ్వరరావు హాజరై కేక్ కట్ చేసి, పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ, గత వైకాపా పాలనలో రాష్ట్రంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి, వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు, కూటమి ఏర్పాట్లలో చురుకైన పాత్ర పోషించి రాష్ట్ర పునర్నిర్మాణంలో కీలకంగా ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా ఆకాంక్షిస్తున్నామన్నారు.ముందుగా ఎమ్మెల్యే కి జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు అంగులూరి నరసింహారావు, మండల అధ్యక్షుడు పూరిమెట్ల గురునాథం, గ్రామ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయకులు బింకం శేషయ్య, బింకం నాగేంద్ర, అడపా నరసయ్య, ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, కిలారి రమణయ్యతో పాటు యువత పాల్గొన్నారు.



### ఘనంగా పవన్ కళ్యాణ్
## జన్మదిన వేడుకలు

**జనసేన నాయకుల ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు**



**పొన్నలూరు, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు.ఏఎంసి చైర్మన్ కర్ణ కోటిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు అనుమోలు సాంబయ్య, టీడీపీ నాయకులు మండవ మురళి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పిల్లిపోగు పీటర్ బాబు, ఎలమందల మాల్యాద్రి, నూకల లక్ష్మీనారాయణ, నల్లపు బ్రహ్మయ్య, షేక్ ఖాజావలి, షేక్ భాష, కర్ణ తిరుమల రెడ్డి, సిహెచ్ భాష, రాజేష్, రాజు, అనిల్, యెలియా, యోనా, మాధవ, మోషే, అశోక్ , టిడిపి నాయకులు నర్సయ్య , కూటమి నాయకులు పాల్గొన్నారు.వేడుక సందర్భంగా పటాకులు పేల్చి, పవన్ స్టార్ నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. పవన్ కళ్యాణ్ అభిమానులు, కూటమి నాయకులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత
## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**కనిగిరి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ప్రజలకి చేరువ జనసేన నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కనిగిరి పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి నందు పండ్లు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి జనసేన నాయకులు వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఇండ్ల రమేష్, జిల్లా కార్యదర్శి రహీముల్లా, జిల్లా ప్రోగ్రాం కమిటీ రామిశెట్టి సునీల్, స్వామి, మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి
## జన్మదిన వేడుకలు





**కనిగిరి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ప్రజలకు చేరువ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కనిగిరి నియోజకవర్గం క నిగిరి పట్టణంలో వృద్ధా ఆశ్రమం లో కనిగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఇండ్ల రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ నాగరాజు మరియు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి రహీముల్లా రాజకీయ సీనియర్ నాయకులు దేవకి వెంకటేశ్వర్లు జిల్లా సంయుక్త కార్యదర్శి డేగల దొరస్వామి నాయుడు ప్రోగ్రాం కమిటీ సభ్యులు రామ్ శెట్టి సునీల్ సీనియర్ నాయకులు భాషా గారు అంజి నాయుడు డేగ సూర్యనారాయణ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006.
AND PUBLISHED FROM H NO. 5-212-4, KOTTURU , KANIGIRI, PRAKASAM, ANDHRA PRADESH - 523230 RNI NO : APTEL 2020/80178. CELL : +91 891 934 5606